# తెలివైన కాకి

అనగనగా ఒక కాకి, ఒక చెట్టుపై నివసిస్తూ ఉండేది. ఆ చెట్టు కిందనే ఉన్న పుట్టలో ఒక పాము ఉండేది.

ఆ కాకి తన గూడులో కొన్ని గుడ్లను పెట్టింది. అది ఆహారం కోసం బయటకు వెళ్ళింది. అప్పుడే ఆ పాము చెట్టు పైకి పాకుతూ వచ్చి, ఆ కాకి పెట్టిన గుడ్లను అన్నిటిని తిన్నది. తిరిగి వచ్చిన కాకి చాలా బాధపడ్డది. ఎలాగైనా ఆ పాము పీడను వదిలించుకోవాలని అనుకున్నది.

ఒకరోజు ఆ కాకి నదీ తీరానికి వెళ్ళింది. అక్కడ ఒక యువరాణి  తన విలువైన నగలను ఒడ్డున పెట్టి, స్నానం చేయడానికి వెళ్ళింది.

ఆ కాకి ఒక విలువైన హారాన్ని తీసుకొని వెళ్లి, పాము ఉండే పుట్టలో వదిలివేసింది.

హారం కోసం కాకి వెంటబడి వచ్చిన రాజభటులు ఆ పాము పుట్టను త్రవ్వారు. లోపల ఉన్న పాము బయటికి వచ్చింది. వారు ఆ పామును చంపివేసి, హారాన్ని తీసుకొని వెళ్లారు. పాము పీడ పోయినందుకు కాకి ఎంతో సంతోషించింది.

www.msbadi.com

LIVEWORKSHEETS